## కాలమ్ దాటని కథ

ముగ్గురు పాతస్నేహితులు చాలాకాలానికి ఓ సాయంత్రం వేసవి విడిదిలో కలుసుకున్నారు. ముగ్గురూ మధ్యవయస్కులే. చాలా ఏళ్ళ తరువాత కలుసుకోవటంతో, వాళ్ళు కబుర్లలో పడి కష్టసుఖాలు చెప్పుకో సాగారు.

మొదటివాడు "నాకు ఈ మధ్య కాస్త చెవుడు వస్తున్నట్టు అనుమానంగా వుంది. 'ఇయర్ ఎయిడ్' వాడదామండే నామోషీగా వుంటుంది. దానివల్ల చెప్పకుండానే, నాకు చెవుడు వున్నట్టు తెలిసిపోతుంది గదా!" అన్నాడు, బాధగా.

అతని మాటలు విన్న రెండవ వాడు "అలా అయితే పర్వాలేదు...కొంత నయమే! నాకు యీమధ్య చత్వారం వచ్చిపడింది! మొన్న మాకాలనీలో ఓయిల్లు మాయిల్లే అనుకుని, గడప
మీద నిలబడి వున్న మనిషిని "హలో డార్లింగ్!"

## పరిష్కారం లేని సమస్య

అంటూ బుగ్గమీద చిటికవేశాను! తర్వాత తెలిసింది అది పెద్ద పొరపాటని... ఇక ఆగొడవ మాటల్లో చెప్పలేను!..."అన్నాడు, బాధగా.

ఇద్దరు మిత్రుల మాటవిన్న మూడవ వాడు కాస్సేపు నిట్టూర్చి "మీసమస్యయితే- ఇయర్ ఎయిడ్ వాడి, కళ్లజోడు పెట్టుకుని సర్దుకోవచ్చు! నాకు మతిమరుపు వచ్చిందంటోంది మా ఆవిడ! కాని నాకు ఆవిడ చెప్పినంత మతిమరుపు లేదని నాధృడ విశ్వాసం!" అన్నాడు.

అతన మాటలు విన్న మిత్రులు "నీకు మతిమరుపు వొచ్చిందని-నువ్వా! మతిమరుపు లేదని మీ ఆవిడా- ఎలా అనుకుంటున్నారు?" అడిగారు, ఇద్దరు."నాకు మా ఆవిడకూ ప్రణయకలహాలు వచ్చినపుడు నేనే క్షమాపణ చెప్పి ఆమెను ముద్దుపెట్టుకుంటాను! మొన్నొక రాత్రి క్షమాపణ చెప్పి ముద్దుపెట్టుకోబోతే- ఇందాకేగా మనిద్దరి మధ్యా సంధికుదిరిందని ముద్దాడారు! మీకు మతిమరుపు ఈ మధ్య ఎక్కువయ్యింది,' అంది" అన్నాడు, మూడవ వాడు. మిత్రులిద్దరూ నోరుతెరిచారు.

-ఎం.డి.సౌజన్య

---

అవ్‌ద్యూష్కిన్ లోయకి దగ్గరగా వున్న స్టెప్ మైదానం కళ్లంలో అర్ధరాత్రప్పుడు, సమిష్టి క్షేత్రానికి చెందిన మూడు గడ్డి వాములు తగలెడి పోయాయి. తొలి కోడికూతతో పరుగెత్తుకొచ్చారు, పక్క భవంతిలో కాపురం వున్న గొడారిమిత్రోహ, వొళ్లు చెడ్డీతొడుక్కుని, అర్సెనీయ్ యింటికి పరుగెత్తుకెళ్లి మంచుపూతతో నిండున్న కిటికీ దగ్గర పెద్ద గొడవ చేశాడు.

"లేవయ్యా, లేలే! గడ్డివాములు తగలెడి పోతున్నాయి. మంటలు— మంటలు—!"

అర్సెనేయ్ ఆపాళంగా చెంగున లేచిపోయి దుస్తులు వేసుకోకుండానే రాత్రి జుబ్బాతోనే పోర్చి లోకి వచ్చి, చెర్రీ చెట్లకొమ్మల సందుల్లోంచి, చూసి, పళ్ల బిగించి, పళ్లసందుల్లోంచి నోరారా ఒక్కతిట్టు తిట్టాడు. దిబ్బ వెనకాల నీలిరంగు మంచు వోప్‌కి యెగువను, గాలికి రేగుతున్న రక్తవర్ణపు స్తంభం చంద్రుణ్ణి అందుకుందుకు యెగురుతూంది. ఆర్త్యోమ్‌తాత గోడిగని గుర్రాల సాలలోంచి తీసుకొచ్చేసి, దానికి కళ్లెం తొడిగి, రోజుకుంటూ, బోజ్జా, తనూ ఎగిరి, దాని యెముకల వీపు మీద కూచుని, ఒక కాలిని జాగ్రత్తగా యిటు పక్కకి మళ్లించుకుని, గుర్రాన్ని కదం తొక్కించి మంటలు లేస్తున్న చోటుకి వెళ్లాడు. తను వెళ్లి పోయేముందు పోర్చి మెట్లదగ్గర అర్సెనీయ్‌ని కేకేసి,

"గిట్టక చేసిన పని యిది! నా యెరుపు మచ్చల గుర్రం— పశువులు— అన్నీ యిహ మేత లేక చావ్వలసిందే! గుర్రాలకి తోకలు ఎగొట్టి కబేళాకి పంపించేయ్!"

* * *

మంటలు లేస్తున్న చోటుకి తెల్లవారగానే వెళ్ళాడు అర్సెనీయ్. పొగలు లేస్తున్న బూడిద పోగులు చుట్టూ వున్న దున్నిననేల ఆవిరి కక్కుతూంది. పచ్చని ధాన్యపు మొలకలు తలెత్తి ధైర్యంగా పైకి చూస్తున్నాయి.

అర్సెనీయ్ నేలమీద కూర్చుని, నాలుగు చెరగులా చూశాడు. ఇనపమేకులు తాపడం చేసిన ఇంగ్లీషు బూట్లజాడలు, చమటోడుతున్న భూమి మీదున్న మంచుబురదలో కనబడ్డాయి. మేకు బుర్రల వొత్తిడికి పడిన కళ్లాలు నల్లగా, అమ్మ వారి మచ్చల్లా కానొచ్చాయి. అర్సెనీయ్ ఓ సిగరెట్టు వెలిగించి, స్టెప్ మైదానంలోకి తొంగుకుంటూ వలయాలు మాదిరిగా వెళ్తున్న అడుగుల జాడకేసి అలా చూసి, లేచి మంచుని, ఆ జాడల వెంటే కచాలోకవ దిశగా కొంత దూరం వెళ్లాడు. కొంత దూరంలో వంకరటింకర జాడలు మళ్లీ ఒక తీరులో వెళ్లడం కనబడింది. గడ్డకట్టుకుపోయిన ఒక మడుగుమీద జారుతూన్నపుడు, వొక అడుగు మంచుపెచ్చును బర్రున గీసుకుంది. యేదో అడవిజంతువు యొక్క జాడ వెంట పడినట్టు ఆ మనిషి జాడ వెంట పడ్డాడు— మౌనంగా— రహస్యం పసిగట్టేశాననే నమ్మకంతో అర్సెనీయ్.

చిట్టచివరకి, కళ్లం అంచు దాటిన తరువాత అలెక్సాండ్రే యింటికున్న కంచెదగ్గర మాయమైపోయాయి అడుగుజాడలు. -- అర్సెనీయ్ నిట్టూర్చాడు. తన భుజం మీదున్న తుపాకీని— తన తండ్రి పాత తుపాకీని— యీభుజాన్నుంచి ఆ భుజానికి మార్చుకున్నాడు. మార్చుకుని సమిష్టిక్షేత్రానికి మళ్లుతున్న రోడ్డంట నడిచాడు.

* * *

జారుజారుగా వున్న శిశువు శరీరాన్ని మంత్రసాని టపీ, టపీ, చేత్తో చరిచి, చేతులు టబ్బులో కడుక్కుని అడ్డుతెరమీద నుంచి కేకేసింది.

"ఇదిగో, అర్సెనీయ్ విను— సమిష్టిక్షేత్రానికి ఓ అబ్బాయిని బహుమతి చేసిందయ్యా యీవిడ. వీణ్ణి జ్ఞానస్నానానికి పంపించవు కదా?"

పువ్వుల అద్దకం నూలు తెరని ఆర్సెనీయ్, మౌనంగా పక్కకి వొసిలించి చూశాడు. నెత్తురుతో తడిసిన కప్పకునే దుప్పటి కిందనుండి ద్వేషంతో నిండిన అన్నా నీలిరంగు కళ్ళు అతనికేసి చూస్తున్నాయి. కన్నీటిని మింగి ఆమె బుస్సుమంది.

"ఫో, యిక్కడినుంచి ఫో, నిన్ను చూస్తే నాకసహ్యం వేస్తూంది. నీ ముఖం యిక చూడదల్చుకోలేదు."

ఆమె గోడవయిపు తిరిగిపోయి భళ్ళున యేడ్చింది.

సాఫీగా దిమిశా చేసిన రోడ్డులా వుండేది జీవితం, మరి యిప్పుడేమోను. ఇప్పుడతని గొంతులో వుప్పు గడ్డ వొహటి అడ్డుకుంది. పెద్ద బెంగవొహటి అతని గొంతుని తోడేలు కోరలతో కొరికేస్తోంది.

ఇది జరిగిన రెండ్రోజుల తరువాత, యింకా మిగిలిన గంటెల్ని నూర్పించడానికని ధాన్యపు కొట్లోకి వెళ్ళాడు అర్సెనీయ్. నూర్పిడి యంత్రం మోటారు వొకంతట పనిచేసింది కాదు. సాయంత్రం వరకు దానితో తంటాలు పడ్డంతోనే సరిపోయింది. చిట్టచివరికి అది బాగై పని చేయడం మొదలెట్టేసరికి మునిచీకటి మొదలైంది. వల్లని పొప్లారు చెట్ల వెనకాల రాత్రి, చీకట్లు కమ్ముతూంది.

"అర్సెనెయ్ ఆంద్రెయెవిచ్! ఒక్కసారిలా వస్తావా!"

అర్సెనెయ్ బయటకెళ్ళాడు. బల్లచెక్కలతో పెట్టిన గోడవెనకాల ఆన్నా శాలువ కప్పుకొని వుంది.

"ఆన్నా! యేం, పిలిచావ్?"

ఆన్నా గొంతుక అదేమిటో వెలుగు రాసినట్టుగాను, కొత్తగాను వినబడింది. ఆ గొంతుక తన భార్యదే అని అతను పోల్చుకోలేకపోయాడు.

"నీకు పుణ్యముండేను. క్రీస్తుపేరు చెప్పి, దేముడి పేరు చెప్పి, నిన్ను బతిమాలు కొంటున్నాను. నా మొగుడిదగ్గరకి వెళ్లిపోనీయ్, నన్ను! నిన్ను బతిమాలుకుంటున్నాను. నన్ను రమ్మని పిలుస్తున్నాడు. పిల్లాణ్ణి